"ప్రేమించావ్రోయ్" అన్నాడు హుషారుగా రామారావు.

"అలా కిటికీలో కూచుని ప్రేమించానంటాడు—జరుగుతున్నాదేమో చూడండ్రా" అని వెంకటేశ్వర్లు.

"పక్కింటి నారాయణయ్యగారి కూతుర్ని కాదుగదా?" సుబ్బారావు ప్రశ్న.

"అందమైన కోతిపిల ఆ అరవపిల్ల".

"ఎవడా కూసింది?" అని పక్కింటి అయ్యగారికూతురిమీద మమత పెంచుకొంటున్న గోపాలం కరుకంఠం ధ్వనించింది.

"'ఇమ్మనుజేశ్వరాధముల' పద్యం పాడిన శ్రీనాథుడనుకుంటూ—నేనుమాత్రం కాదు".

"ఇంతకీ రామారావు ప్రేమసంగతేం చేశాడు?"

"చెయ్యడానికేముంది... వాడి ప్రేమగాథ వినే ఓపిక ఎవడికుంది?"

"ప్రస్తుతం సిగరెట్టు, ఆ తర్వాత కాఫీ ఇస్తే నే వింటా" అన్నాడు సుబ్బారావు.

రామారావు కిటికీలోంచి దూకి సుబ్బారావుకో సిగరెట్టు పడేసి, హాలో దవనగా అందరికేసి చూసి "నేనీసారి చాల సిన్సియర్; ఇంతకీ ఎవరో తెలుసా?" అన్నాడు.

మిత్రబృందంలో కలగవల్సినంత కుతూహలం కలగకపోడంతో తనే మళ్ళా మొదలెట్టాడు.

"ఎదురింటి మేష్టారు పిల్ల పెళ్ళి చెయ్యలేక ఎంత బాధపడుతున్నాడో మీకేం తెలుసు? ఇంటిదగ్గర్నించి యం. వో. లు వస్తుంటే మీకేం పడతాయి ఇవి?"


"ఎదురింటి మేష్టారి కూతురు సీతారత్నమా? పాపం! నిజమే!—విచారించవలసిన విషయమే. ఇంతకీ నీకు ఆయన కూతురి మీద ప్రేమా, లేక ఆయనమీద జాలా?" అన్నాడు వెంకటేశ్వర్లు.

"రెండూనూ" అన్నాడు కాసేపాలోచించి రామారావు.

"అయితే వధ్యేహాలెయ్యకు — తెలిస్తే మీ నాన్న తన్నగలడు," అని తేల్చాడు సుబ్బారావు.

ఎదురింటి మేష్టారు ఆ వీధిలో వాళ్ళందరికీ మేష్టారే. ఆయనికి స్కూల్లో పని. ఆయన కూతురు సీతారత్నం కొంచెం పొడుగ్గా, కళ్ళంత పులుముకున్న కాటికతో ముచ్చటగా వుంటుంది. మేష్టారి భార్య ఆ పిల్లకి 'ఈడువచ్చేసిం'దని ఆపిల్ల పదకొండేళ్ళ నాడే మొదలెట్టి, ఆకొస్త ఐనతర్వాత ఈ మూడేళ్ళటికూడా మేష్టార్ని పిల్లదాని పెళ్ళి కాస్త ఐందనిపించేయమని పోరుతోంది. మేష్టారికీవుంది, చెయ్యాలని. కొండల్లా కట్నం పొయ్యడానికి డబ్బు, అది దొరికే మార్గమూ, పిల పెళ్ళిచేసే వీలూ లేక ఆయన కూతుర్ని స్కూల్లో చేర్పించాడు—మళ్లీ మాంచిలేక సీతారత్నం ఎదురింటి డాబా మీదినుంచి కాలేజిపిలలు తన్ని చూసి చేసే చేష్టల్ని చూసి కొదిగా నవ్వుకొనేది.

పరిస్థితులిలావుండగా రామారావు సీతారత్నానికి, ముద్దులు మూటగట్టే ప్రేమలేఖ రాశాడు. ఆ అమ్మాయి కంగారుపడి తండ్రికిచ్చింది. ఆయన సాయంత్రం రామారావుని దూరంగా తీసికెళ్ళి, జేబులోంచి ఆ ఉత్తరంతీస్తూ "మీలాంటి చదువుకునే వాళ్ళే ఇలా చేస్తే మా బతుకేంగాను? అసలే పెళ్ళి చెయ్యలేక వస్తుంటే, ఇలాంటి అపవాదు పడితే పిల్లని చూసేవాడుంటాడా? మీరే చెప్పండి" అన్నాడు.




రామారావు పశ్చాత్తాపం ఇలా అవుతుందని, తెలీక బిత్తరపోయాడు. చివరికి "నిజంగా పెళ్లి జేసుకుందామనే నండీ..." అన్నాడు.

"దానికి మాత్రం మారంలేదు నాయనా! మీ నాన్నగారూ, తల్లిదండ్రీ చూసుకోవాలి. పెద్దల కోరికలు తీరాలి. ఉద్దేశం మంచిదైనా ఇలాంటి ఆవేశం పనికిరాదు బాబూ," అని మేష్టారు మెత్తగా చివాట్లేసి వెళ్లిపోయారు.

సంస్కర్త కాబోయిన రామారావుకి అరికాలిమంట నెత్తికెక్కింది — ఆయన ప్రవర్తన చూసి. తన వుద్దేశాన్ని అంత నీచంగా తీసేస్తాడా అని ఆవేశపడిపోయాడు. సెలవల్లో ఇంటికెళ్ళి తల్లితో విషయం కదిపి సీతారత్నం సంగతి చెప్పాడు. ఆవిడ భర్తకి చెప్పింది. ఆయన ఏం మాటాడక ఓ పది హేనురోజుల్లో ఓ మాంచి సంబంధం చూసి కొడుక్కి పెళ్లి కానిచ్చేశాడు.

రామారావు ఏదో అనబోయి, చెయ్యబోయి, పిల్లనీ, మామగార్నీ, వాళ్ళమేడనీ చూసి తగ్గాడు. సెలవల్నించి విడుపోగుల్లో వచ్చిన రామారావుకి పదువేలు దక్కాయి. మిత్రబృందానికి 'పార్టీ'కూడా ఇచ్చాడు— వివాహసందర్భం పురస్కరించుకొని.

* * *

మేష్టారింటికి సీతారత్నాన్ని చూడటానికి వచ్చేవాళ్ళు వస్తున్నారు, వెళ్ళేవాళ్ళు వెళుతున్నారు. ఎవరికిధరా పది వేలకి తగ్గకపోవడంతో మేష్టారికి కొడామ లెక్కనట్టుగావుంది.

ఆ సాయంత్రం సుబ్బారావు అంటున్నాడు! "సీతారత్నాన్ని రేపు ఓ రెండో పెళ్ళి పెళ్ళికొడుకు చూడానికి వస్తున్నాట—మన 'లాండ్రీవాడు' చెప్పాడు."

మిత్రులంతా మేష్టారు తనకూతురి భావిజీవితన్నలా భగ్నం చేస్తున్నందుకు సాధారణంగా విచారించారు. తల తాకట్టు పెట్టి అయినా మంచిసంబంధం చెయ్యాలన్నారు. కాకిముక్కుకి దొండపండులా రెండో పెళ్ళివాడికా అని కోపగించారు. రాత్రి సినిమాకివెళ్ళి హాయిగా పడుకొన్నారు. సంబంధమూ కుదరలేదు ఆ పిల్లకి.

"ఇవాళింకో పెళ్ళికొడుకు వస్తున్నాటోయ్" అన్నాడు వెంకటేశ్వర్లు ఓ పది రోజులు పోయాక.

"సీతారత్నాన్ని చూసుకుందుకు వచ్చినతనికి ఇరవై ఎనిమిదేళ్ళుంటాయి. నల్లగా, పొడుగాటి ముక్కుతో, దృఢంగా వున్నాడు. సీతారత్నానికి ఇలాంటి చూపులు అలవాటైపోయి ఓ సారిమాత్రం చూసింది అతనివైపు...కబుకుగా పెరిగిన కనుబొమలూ, ఎర్రటి జీరలున్న కళ్ళుచూసి తల దించేసుకుంది. ఆ పిలని అతనితో వచ్చినవాళ్ళు నడిపించారు, జడ చూశారు, పాడమన్నారు—ఒక్క పరిగెత్తడం మినహా అన్నీ చేయించి నచ్చిందన్నారు. ఎలాగైతేనేం ఆ సంబంధం ఖాయపర్చారు మేష్టారు. పదిరోజుల్లో సంతకాలేసి పెళ్ళి అయిందనిపించారు— వెయ్యి రూపాయల కట్నంతో.

పెళ్ళికొచ్చిన పెళ్లికొడుకుని చూసి సుబ్బారావు అన్నాడు:" వీడిది మావూరేరా! మొదటి పెళ్ళాన్ని వదిలేశాడు"

"ఏం? ఏం చేత?"

"నూతిలో దూకిందట ఆవిడ ఓ రాత్రి వీడి బాధ పడలేక. కొంపతంటదని ఏదో చేశాడంటారు. బాధలు పడలేక మళ్ళా రాలేదంటారు."

"అలాంటివాడికి కేలా ఇస్తున్నారు రా మేష్టారు?"

"ఇలా చేసే ఆడపిల్లల గొంతు కోస్తున్నారు."

అని కాసేపు సంఘాన్ని ఏకి పారేసి అలిసిపోయి ఊరుకున్నారు మిత్ర బృందం.

సీతా రత్నం వెలితోజుల్లో కాళ్ళకి పారాణితో, ముఖానికి పసుపుతో, కళ్ళల్లో నీళ్ళతో తలిదండ్రుల్ని విడిచి కాపరానికెళ్ళింది.

"హమ్మయ్య! కన్నె చెర వదిలింది," అనుకున్నారు మేష్టారు బండి ఎక్కుతున్న కూతుర్ని చూస్తూ కళ్ళు తుడుచుకుంటూ.

* * *

తొమ్మిది నెల్ల తర్వాత సీతారత్నం పుట్టింటికొచ్చింది. దొడ్లో నీళ్ళు తోడుతూ ఎదురింటి డాబా వేపు చూసింది. కేరింతాలు కొడూ,

"ఆవిడ మొగుడు గాడికి కుదరని రోగాలు ఇంట్లో పనంతా ఆవిడే చేయాలి. మరి ఏమవసరమొచ్చిందో," అన్నాడు సుబ్బారావు.

ఇంకో నెల్లాళ్ళల్లో పరీక్షలవుతాయనగా శ్రద్ధగా చదువుతున్నారు విద్యార్థులు. ఓరోజు సాయంత్రం వెంకటేశ్వర్లు తండ్రి వొచ్చి పుత్రాణ్ణి తీసికెళ్ళి ప్లీడరు సుందరరామయ్యగారి సంబంధం చూసి వచ్చారు. కట్నం కింద ఎనిమిదివేలు మాట్లాడుకొన్నారు...... పెళ్ళి పరీక్షలైన తర్వాత అని స్థిరపరుచుకొన్నారు. పరీక్షలు అయిపోయాయి. తర్వాత వెం-

వాడికేం జబ్బులున్నాయో! ఏవీ చూసుకోకుండా పిల్లనిలా గోతిలోకి తోసెయ్యడమే," వెంకటేశ్వర్లు అడిగాడు కోపంగా.

కాసేపు విచారించారు. తరవాత లేచి కాఫీ తాగి, సినిమా చూసి బస్సులో కేరింతాలు కొడ్తూ, సినిమాలో చూసిన రొమాంటిక్ సీను మననం చేస్తూ అట్టహాసంతో తిరిగొస్తున్నారు.

ఆ దేసమయానికి సీతారత్నం-పదిహేడేళ్ళ సీతారత్నం, మూలగదిలో సన్నగా వెలుగుతూన్న దీపం ముందు కూచుని జీవం లేని వదనంతో ఆకాశంలోకి చూస్తూ జీవచ్ఛవంలా



ఖులాసాగా వున్నారు స్నేహితులు. బరువైన గుండెతో బరువుగా అడుగులేస్తూ ఇంట్లోకెళ్ళింది. సీతారత్నంలో మునపటి కాంతి పోయింది. కళ్ళకింద చర్మం నల్లబడి, కళ్లు గుంటలు పడ్డాయి. రంగుతగ్గి సన్నబడింది. కడుపు మాత్రం ఎత్తుగా వుంది లోపల పెరుగుతూన్న జీవికి నిదర్శనంగా.

ఆ నెల్లో మళ్ళా అత్తారింటి దగ్గర్నుంచి రమ్మంటే హడావిడిగా బయల్దేరి వెళ్ళిపోయింది...దీనంగా తలిదండ్రుల్ని చూస్తూ.

"అప్పుడే వెళ్ళిందేమోయ్ సీతారత్నం?- పాపాయిని చంక నెత్తుకోకుండానే.."

పెళ్ళి గాని మిత్రులంతా కాబోయే పెళ్ళికి ఇవ్వవలసిన 'పార్టీ' చెయ్యమన్నారు.

టాయ్‌లెట్ అయి బయల్దేరబోతూన్న వాళ్ళకి ఎదురింటి మేష్టారింట్లోంచి రాగాలూ, ఏడుపులూ వినపడ్డాయి. డాబామీదికొచ్చారు.

ఒంటెద్దుబండిలోంచి బొట్టు చెరిపేసుకొని. గాజులు తీయించేసుకుని, తెల చీరతో దిగుతోంది సీతారత్నం. తల్లి రాగాలనీ, తండ్రి ఏడ్పులనీ, ఆమె జీవం లేని మొహాన్నీ చూసి అంతా బాధపడ్డారు.

"ఆ వెధవకి నే ఇలా అవుతుందని నాకు ముందే తెలుసు," అన్నాడు సుబ్బారావు.

"ఆమాత్రం ముందే తెలుసుకోవద్దూ,

పడివుంది.

కొడిగట్టిపోతూన్న వత్తితో కొండెక్కిపోతూన్న దీపం గాలికి రెపరెపలాడింది...

"ఈ తప్పెవరిది?" అన్నట్లు.

కాసేపట్లో పెద్దగాలికి దీపం కొస్తా ఆఖరిసారిగా దీనంగా చలించి కొండెక్కిపోయింది.

గది చీకటయిపోయింది. బైట ఎంతో వెన్నెలకాస్తోంది.